# భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**


తేది: 05.09.2018

## పత్రికా ప్రకటన

ప్రముఖ సినీ నటి సత్య చౌదరి తోపాటు మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుంచి మంచిర్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీని బలోపేతం చేయడానికి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిజెపి విధానాలు, చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా. కె లక్ష్మణ్ సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపిలో చేరారు.

ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మన్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ దుందుడుకు చర్యలకు, ఒంటెద్దు పోకడలకు, ఏకపక్ష నిర్ణయాలతో ప్రజలు విసిగిపోయారు. ఇటీవల జరిగిన ప్రగతి నివేదిక సభ వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ప్రజల్లో ఉన్న వ్యతిరేకత దృష్ట్యా సభ ప్రభుత్వం పట్ల ఉన్న, పార్టీ అధినేత కేసీఆర్ పట్ల విశ్వాసం లేక 25 లక్షల మందిని సమీక్షిస్తామని గొప్పలకు పోయినా చివరకు టిఆర్ఎస్ కార్యకర్తలు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రత్యేకత ఆ సభ దోహదపడింది. రాబోయే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ కి ఓటమి ఖాయమని ప్రజలు తేల్చారు. క్యాబినెట్ సమావేశాలు కేవలం తాయిలాలు ప్రకటించడానికే ఉపయోగించుకుంటున్నారు తప్ప ఇది ఓట్ల కోసం వేసే గాలమని ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నాలుగున్నర సంవత్సరాలలో విస్మరించారని ప్రజలకు పూర్తిగా తెలుసు. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారడి మాటలను ప్రజలు విశ్వసించే స్థితిలో లేరు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయిన తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ కి బిజెపి ప్రత్యామ్నాయం అని నమ్ముతున్నారు.

కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా పాముకు పాలు పోసినట్లు మతోన్మాద రాజకీయాలు నడిపే ఎంఐఎంను పెంచి పోషించాయి. మజ్లిస్ పార్టీ అజెండాను అమలుచేసే టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలంటే ఎంఐఎం పార్టీ లొంగి ఖరాఖండిగా అధికారికంగానే చేయమని తేల్చడాన్ని తెలంగాణ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఒక క్యాబినెట్ సమావేశం కేవలం ఎంఐఎం పార్టీకి అప్పనంగా ప్రభుత్వ స్థలాన్ని అప్పగించడానికి నిర్ణయం తీసుకోవడం ఎంతవరకు సమంజసం.

ఏకకాలంలో ఎన్నికలు జరిగితే దేశంలో ప్రజాధనం వృధా కాదని ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ జమిలి ఎన్నికలు గురించి ఆలోచిస్తుంటే రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ జెమిని ఎన్నికలు సరైనవే అని చెప్పి లా కమిషన్ కు లేఖ ఇచ్చినటువంటి టిఆర్ఎస్ పార్టీ ఆరు నెలల ముందుగా ఎందుకు ముందస్తుకు వెళ్తుందో ప్రజలకు వివరించాలి. దీని వెనుక ఉన్న మతలబ్ ఏమిటి? తెలంగాణ రాష్ట్రం తమ రాజ్యం అయినట్టుగా రాజరిక వ్యవస్థలో ఉన్నట్లుగా వ్యవహరిస్తుండాన్ని తెలంగాణ సమాజం టీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. వివిధ సామాజిక రంగాల నుండి ఎంతోమంది బిజెపికు వస్తున్నారు. సినీరంగం నుండి మాధవి లత, రేష్మా రాథోడ్, కవిత, లాంటి అనేకమంది బిజెపిలో చేరారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా శ్రీ నరేంద్రమోడీ గారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఒక్క అవినీతి ఆరోపణలు లేకుండా ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నది శ్రీ నరేంద్రమోడీ స్ఫూర్తి తో బీజేపీ లో చేరుతున్నారు,

ఎన్నికల శంఖారావాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ అమిత్ షా మహబూబ్ నగర్ నుండి స్వయంగా బహిరంగసభ ద్వారా పూరించనున్నారు. బిజెపి ఎన్నికలకు సిద్ధం గా సకాలంలో వచ్చినా, ముందస్తుగా వచ్చినా ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం. ప్రతి రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగే బహిరంగ సభలో జాతీయ నాయకులు పాల్గొంటారు. రాబోయే ఎన్నికలను సవాలుగా తీసుకొని బిజెపి కార్యకర్తలు ముందుకు సాగాలని కోరుకుంటున్నాం.

భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

వ్యక్తిని కాకుండా ప్రజలను నమ్ముకొని ముందుకు సాగుతున్న పార్టీ బిజెపి. టిఆర్ఎస్ పార్టీ లాగా ఒక కుటుంబం గుప్పిట్లో పెట్టుకున్న పార్టీ కాదు. ప్రజలే న్యాయనిర్ణేతలు. మాకు ప్రజలతో, ప్రజా సంఘాలతో సంబంధాలు కొనసాగిస్తూ తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుంటాం.

టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మెజార్టీ ఉన్న దృష్ట్యా అసెంబ్లీ ని రద్దు చేసినా దానిని ఎన్నికల సంఘం, రాష్ట్రపతి, గవర్నర్ దీనిపై నిర్ణయం తీసుకొని ఆపద్ధర్మ ప్రభుత్వం గా గుర్తించాలా లేదా ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనేది ఎన్నికల సంఘంతో పాటు రాజ్యాంగ సంస్థలు నిర్ణయిస్తాయి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి సిద్ధంగా ఉన్నది బిజెపికి బ్రహ్మాస్త్రం శ్రీ నరేంద్రమోడీ గారు. ప్రజల ఆశలకు, ఆలోచనలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుందనేది అందరూ గుర్తించారు. రాష్ట్రంలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. బీజేపీ కి అవకాశం ఇవ్వాలి అని ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి కుంభకోణాలు ప్రజలు చూశారు. నేడు తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు బిజెపికి అధికారం ఇవ్వాలని ఆశిస్తున్నాం. గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రజా సమస్యలను, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయని టిఆర్ఎస్ ప్రభుత్వంపై బిజెపి అనేక ఉద్యమాలను పోరాటాలను చేసింది.

గ్రామ గ్రామానికి – పల్లె పల్లెకు శ్రీ మోడీ విధానాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను బైక్ ర్యాలీల ద్వారా, పోరాటాల ద్వారా వివరించడం జరిగింది. శ్రీ మోదీ తరహా పాలన తెలంగాణలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. బిజెపిని ఆదరిస్తారన్న పూర్తి విశ్వాసం తెలంగాణ ప్రజలపై బీజేపీకి ఉంది.

ఢిల్లీలో ఈనెల 8,9న జరిగే బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలలో రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, మిజోరం, రాజస్తాన్ లతోపాటు తెలంగాణలో ముందస్తుగా ఎన్నికలు జరిగితే తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి ప్రత్యేకంగా సమావేశం కావడం జరుగుతుంది. సెప్టెంబర్ 8న బిజెపి నాయకులతో శ్రీ అమిత్ షా గారు ఢిల్లీలో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. శ్రీ అమిత్ షా గారు తెలంగాణ పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. 2 శాతం ఓట్లు లేని, ఒక్క సీటు లేని రాష్ట్రాల్లో కూడా శ్రీ అమిత్ షా గారు, బిజెపి విధానాలతో అధికారంలోకి తీసుకొచ్చారు. ఏ విజయ సూత్రాలను అనుసరించి వివిధ రాష్ట్రాలలో బిజెపి శ్రీ అమిత్ షా నాయకత్వంలో విజయం సాధించారో అదేవిధంగా తెలంగాణలో కూడా అదే విజయ సూత్రాలను పాటించి బిజెపిని అధికారంలోకి తీసుకొస్తారు అన్న నమ్మకం మాకు ఉంది.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ చింతా సాంబమూర్తి, శ్రీ జి ప్రేమేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీ ఎన్. వి, సుభాష్, శ్రీ ఎ. రాకేష్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుగుణాకర్ రావు, ఎస్టి మోర్చా జాతీయ కార్యదర్శి శ్రీ అమర్ సింగ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యాలయ కార్యదర్శి**